## రైలు ఢీకొని వ్యక్తి మృతి

మన తెలంగాణ/చిన్నశంకరంపేట: రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని మిర్జాపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో బుధవారం చోటుచేసుకుంది. మండల పరిధిలోని శాలి పేట గ్రామానికి చెందిన నర్ర సత్యనారాయణ (35) మిర్జాపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలు దాటుతుండగా ప్రమాదవశాత్తు రైలు ఢీకొని అక్కడికక్కడే మృతి చెందారు. కామారెడ్డి రైల్వే పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 4న తూప్రాన్‌కు రానున్న కేంద్ర హోం మంత్రి అమిత్ షా

▸ హాజరుకానున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ▸ తెలంగాణ సాబర్ డెయిరీ ప్రాజెక్ట్ భూమి పూజకు ఆహ్వానం

మనతె లంగాణ/తూప్రాన్: కేంద్ర ప్రభుత్వ ప్రతిష్ఠాత్మక కార్యక్రమం సహకార్ సే సమృద్ధిలో భాగంగా తెలంగాణ సాబర్ డెయిరీ మిల్క్ ప్లాంట్ భూమి పూజ (శంకుస్థాపన) కార్యక్రమం అక్టోబర్ 4, 2026న నిర్వహించనున్నట్లు సాబర్ డెయిరీ, తెలంగాణ యాజమాన్యం తెలిపింది. ఈ కార్యక్రమం కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో అక్టోబర్ 4, 2026, ఆదివారం ఉదయం 10:00 గంటలకు Urja Industrial Park, తూప్రాన్, మెదక్ జిల్లాలో జరుగుతుంది. ఈ శుభకార్యమునకు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరని సాబర్ డెయిరీ యాజమాన్యం ఆహ్వానిస్తోంది.

## దరఖాస్తుల ఆహ్వానం

మన తెలంగాణ/మెదక్ కలెక్టరేట్: ఖరీఫ్ 202627 ధాన్యం కొనుగోలు సీజన్ సందర్భంగా జిల్లాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో (PPCs) సన్న రకం ధాన్యాన్ని గుర్తించి, ధృవీకరించేందుకు B.Sc.అగ్రికల్చర్ / అగ్రికల్చర్ లో డిప్లొమా/డిప్లమా ఇన్ ఆర్గానిక్ అగ్రికల్చర్/ డిప్లమా ఇన్ సీడ్ టెక్నాలజీ/ బీఎస్సి బాటనీ/బీ జెడ్ సి/ అర్హత కలిగిన వ్యక్తుల సేవలు 2 నెలల కాలానికి అవసరమున్నవని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ బుధవారం తెలిపారు. ధాన్యం కొనుగోల కేంద్రాల సంఖ్య ,అర్హతను పరిగణనలోకి తీసుకుని, అర్హత కలిగిన వ్యక్తుల సేవలు కొరకు జిల్లా స్థాయి కమిటీ తుది నిర్ణయం తీసుకోబడుతుందన్నారు. ఆసక్తి , అర్హత కలిగిన అభ్యర్థులు తమ విద్యార్హతలు, అనుభవ వివరాలతో మెదక్ జిల్లా వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించగలరని తెలిపారు.

# అక్టోబర్ 1 నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాలు

▸ 424 కేంద్రాల్లో 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం అంచనా: జిల్లా కలెక్టర్ హైమావతి

మన తెలంగాణ/సిద్దిపేట: అక్టోబర్ 1 నుంచి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొనుగోలు ప్రక్రియ నిర్వహించాలని జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ సమావేశ మందిరంలో సంబంధిత శాఖల అధికారులు, మిల్లర్లతో ఖరీఫ్ 202627 ధాన్యం కొనుగోళ్లపై సమన్వయ సమావేశం నిర్వహించారు. జిల్లాలోని 424 కొనుగోలు కేంద్రాల్లో సుమారు 3.50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందని తెలిపారు. కేంద్రాల్లో తేమ కొలిచే యంత్రాలు, తూకం యంత్రాలు, టార్పాలిన్లు, డ్రైయర్లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులు, హమాలీలను అందుబాటులో ఉంచాలని సూచించారు. సన్న రకం ధాన్యానికి ప్రత్యేక కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి, ప్రభుత్వం నిర్దేశించిన ఏడు రకాల సన్న ధాన్యానికే రూ.500 బోనస్ వర్తిస్తుందని తెలిపారు. లోతట్టు, వరద ప్రభావిత ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకుండా ప్రత్యామ్నాయ ప్రదేశాలను గుర్తించాలని సూచించారు. కొనుగోలు చేసిన ధాన్యం కేంద్రాల్లో పేరుకుపోకుండా రవాణా, గోదాముల ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేయాలని ఆదేశించారు. సమావేశంలో డీసీఓ ఎస్. గోపీకృష్ణ, ఏడీఆర్‌ఓ. సుధీర్, జిల్లా వ్యవసాయ అధికారి స్వరూపరాణి, లీగల్ మెట్రాలజీ అధికారులు, ఎంవీఐ శ్రీకాంత్‌రెడ్డి తదితరులున్నారు.

# అమిత్ షా పర్యటన నేపథ్యంలో పటిష్ట భద్రతా ఏర్పాట్లు

▸ బ్రహ్మణపల్లిలో అమూల్ పాల కంపెనీ భూమిపూజ కార్యక్రమ ప్రదేశాన్ని పరిశీలించిన ఎస్పీ శ్రీనివాసరావు

మన తెలంగాణ/మెదక్ ప్రతినిధి: బ్రహ్మణపల్లి వద్ద అమూల్ పాల కంపెనీ భూమిపూజ కార్యక్రమానికి కేంద్ర హోంమంత్రి అమిత్ షా అక్టోబర్ 4న హాజరుకానున్న నేపథ్యంలో మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు బుధవారం కార్యక్రమ ప్రదేశాన్ని పరిశీలించి భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా కార్యక్రమ వేదిక, వీవీఐపీ రాకపోకల మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, సభా ప్రాంగణం, పరిసర ప్రాంతాలను క్షుణ్ణంగా పరిశీలించారు. వీవీఐపీ భద్రత, బందోబస్తు, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్, ప్రజలు, వీఐపీల ప్రవేశ, నిష్క్రమణ మార్గాలకు సంబంధించి చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై పోలీసు అధికారులతో చర్చించారు. కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, వాహనాల పార్కింగ్‌కు తగిన ఏర్పాట్లు చేయాలని ఎస్పీ సూచించారు. కార్యక్రమ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో నిరంతరం నిఘా కొనసాగించాలని, అనుమానాస్పద వ్యక్తులు, వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సిబ్బందికి సూచించారు. వీవీఐపీ పర్యటన నేపథ్యంలో విధులు నిర్వహించే ప్రతి పోలీసు అధికారి, సిబ్బంది తమకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని ఎస్పీ ఆదేశించారు. భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలకు తావులేకుండా సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డీఎస్పీ జి. నరేందర్ గౌడ్, సీఐలు సందీప్ రెడ్డి, రంగాకృష్ణ, ఆర్ఐ శైలేందర్, ఎస్ఐలు గంగరాజు, సుభాష్ గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# పౌరులకు పారదర్శకమైన సేవలు అందించడమే లక్ష్యం

▸ అదనపు కలెక్టర్ అంబదాస్ రాజేశ్వర్

మన తెలంగాణ/మెదక్ ప్రతినిధి: పౌరులకు పారదర్శకమైన, జవాబుదారీతనంతో సేవలు అందించడమే సేవోత్తమ్ కార్యక్రమం లక్ష్యమని జిల్లా అదనపు కలెక్టర్ అంబదాసు రాజేశ్వర్ అన్నారు. బుధవారం కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో సేవోత్తమ్ కార్యక్రమాన్ని కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ నుండి సూపరిండెంట్ స్థాయి వరకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అంబదాసు రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా, జవాబుదారీతనంతో ప్రజలకు అందించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సెవోత్తమ్ యొక్క ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే ప్రజలకు సకాలంలో, నాణ్యమైన సేవలు అందించడంతో పాటు వారి సమస్యలను వేగంగా పరిష్కరించేలా అధికారులు, సిబ్బందిలో సామర్థ్యాన్ని పెంపొందించడమే ఈ శిక్షణ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సెవోత్తమ్ అనేది "సేవలో అత్యుత్తమత" సాధించేందుకు రూపొందించిన కార్యక్రమమని, ఈ విధానంలో పౌరుల చార్టర్, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ, సేవల అందించే సామర్థ్యాన్ని పెంపొందించడం వంటి మూడు ప్రధాన అంశాలకు ప్రాధాన్యత ఉంటుందన్నారు. శిక్షణలో భాగంగా ప్రజలకు అందించే ప్రతి ప్రభుత్వ సేవకు సంబంధించి సేవా ప్రమాణాలను నిర్ధారించడం, నిర్ణీత కాలవ్యవధిలో సేవలను అందించడం, సేవల నాణ్యతను పర్యవేక్షించడం, ప్రజల నుంచి అభిప్రాయాలను స్వీకరించడం, ఫిర్యాదులను సమయానుకూలంగా పరిష్కరించడం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏవో యూనస్, రీజనల్ ట్రైనింగ్ మేనేజర్ శంకర్, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాత్రి కల్వర్టుకు మరమ్మతులు

▸ 'మన తెలంగాణ' కథనానికి స్పందన

మన తెలంగాణ/హత్నూర: మండలంలోని కాసాల గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారిపై దెబ్బతిన్న కల్వర్టు సమస్యపై 'మన తెలంగాణ' దినపత్రికలో ప్రచురితమైన కథనానికి పంచాయతీ పాలకవర్గం స్పందించింది. వాహనదారులు, గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గుర్తించి రాత్రివేళ తాత్కాలిక మరమ్మతు పనులు చేపట్టారు.రహదారిపై కల్వర్టు వద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారడంతో పంచాయతీ పాలకవర్గం చర్యలు చేపట్టింది. రాత్రి సమయంలో వాహనదారులకు ఇబ్బందులు కలవకుండా స్వయంగా సర్పంచ్ వెంకటేశం,పంచాయతీ సభ్యులు ప్రతాప్, సాగర్, నాగేష్, నాయకులు భాస్కర్, ప్రభాకర్, అరుణ్ గౌడ్, షకీల్ లు గుంతను పూడ్చి రహదారిని రాకపోకలకు అనుకూలంగా మార్చారు. రాత్రి సమయంలోనూ పనులు చేపట్టి సమస్యను పరిష్కరించడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు.సమస్యను వెలుగులోకి తీసుకురాగానే స్పందించి వెంటనే తాత్కాలిక మరమ్మతులు చేపట్టిన పంచాయతీ పాలకవర్గానికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యానికి ప్రత్యేక శ్రద్ధ

▸ 50 మంది కార్మికులకు ప్రశంసా పత్రాలు

మన తెలంగాణ/సంగారెడ్డి: స్వచ్ఛతా హి సేవ2026 కార్యక్రమంలో భాగంగా సంగారెడ్డి మున్సిపాలిటీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల ఆరోగ్య పరిస్థితిని వైద్య సిబ్బంది పరిశీలించి, అవసరమైన వైద్య సూచనలు అందజేశారు. పారిశుద్ధ్య నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన 50 మంది కార్మికులను గుర్తించి, మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. వారి సేవలను అభినందిస్తూ పారిశుద్ధ్య కార్మికుల కృషిని కొనియాడారు. అదేవిధంగా నమస్తే పథకం కింద చెత్త సేకరణ విధులు నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆటో కార్మికులకు భద్రతా పరికరాలను పంపిణీ చేశారు. కార్మికుల సామాజిక, ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆయుష్మాన్ భారత్ కార్డులను సైతం అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కూన వనిత సంతోష్, కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్లు సతీష్ రెడ్డి, నవాజ్, జాఫర్, జలంధర్, అన్వార్‌తో పాటు మున్సిపల్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. నగర పరిశుభ్రత, ప్రజారోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికులు కీలక పాత్ర పోషిస్తున్నందున వారి ఆరోగ్యం, భద్రత, సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు అధికారులు తెలిపారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికల్లో తప్పుడు లెక్కలపై నిగ్గు తేల్చండి

▸ రాష్ట్ర ఎన్నికల కార్యాలయంలో పిర్యాదు

మన తెలంగాణ/ములుగు: గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం విడుదల చేసిన నిధులను తప్పుడు లెక్కలుజూపి కాజేసిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల కార్యాలయంలో ములుగు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు తూర్పింటి రాజు పిర్యాదు చేశారు. ఈ మేరకు మంగళవారం తప్పుడు లెక్కలకు సంబంధించిన పలు కీలక పత్రాలను సైతం అధికారులు అందజేసినట్లుగా తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలు 2026 మండల ప్రజా పరిషత్ నిర్వహణలో జరిగాయని తెలిపారు. అయితే ఎన్నికల ఖర్చుల నిమిత్తం ఆయా గ్రామ పంచాయతీలకు గాను హెడ్ వైజ్ గా ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. కాగా ఎన్నికల వ్యయానికి సంబంధించిన తప్పుడు బిల్లులను జిల్లా పంచాయతీ అధికారికి సమర్పించి నిధులను దుర్వినియోగం చేశారని ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఆరోపించారు. తప్పుడు బిల్లులతో ప్రభుత్వ నిధులను కాజేసిన అధికారులపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ఎన్నికల అధికారి పిర్యాదు చేసినట్లుగా ఆయన అన్నారు. ప్రజలకు జవాబుదారీగా ఉండాల్సిన అధికారులే ఇలా తప్పుడు లెక్కలు చూపి నిధులు కాజేయడం బాధాకరమని రాజు ఆవేదన వ్యక్తం చేశారు.

## కన్న కుమారులు పట్టించుకోవడం లేదని వృద్ధ దంపతుల ఆత్మహత్య

మన తెలంగాణ/నారాయణఖేడ్: కన్న కుమారులు పట్టించుకోవడం లేదని వృద్ధ దంపతులు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఖేడ్ మండలంలో బుధవారం చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం .. ఖేడ్ మండల పరిధిలోని వాప్తా(కె) గ్రామానికి చెందిన ముంగి నర్సారెడ్డి భార్య ముంగి అంజవ్వలకు ముగ్గురు కుమారులు. కాగా ముగ్గురు కుమారుల్లో ఇద్దరు హైదరాబాద్‌లో నివాసం ఉండగా, ఒకరు స్థానికంగా నివాసం ఉంటున్నారన్నారు. వృద్ధ దంపతులకు తిండి పెట్టకపోగా ఇంటి నుంచి గెంటి వేయడంతో మనస్తాపానికి గురయ్యారు. దీంతో వృద్ధ దంపతులు ముంగి నర్సారెడ్డి(90) భార్య ముంగి అంజవ్వ(85) గ్రామ శివారులోని వారి వ్యవసాయం పొలం వద్ద బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్నారు. ఘటన స్థలానికి ఖేడ్ పోలీసులు చేరుకొని మృతదేహాలను బయటకు తీసిన అనంతరం కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఖేడ్ ఏరియా ఆసుపత్రి తరలించారు.

## సిర్గాపూర్ పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ

మన తెలంగాణ/సిర్గాపూర్: మండల కేంద్రమైన సిర్గాపూర్ పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ పారితోష్ పంకజ్ బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ పరిసరాలను మరియు రికార్డులను పరిశీలించారు. కాగా పోలీస్‌స్టేషన్‌కు వచ్చే వారితో మర్యాద పూర్వకంగా వ్యవహరించాలని, కేసుల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి నేరాలను చేదించాలని ఎస్పి తెలియజేశారు. వారితో పాటుగా సీఐ వెంకటరెడ్డి, ఎస్ఐ మహేష్, సిబ్బంది ఉన్నారు.

## అధైర్యపడొద్దు.. అండగా ఉంటాం

▸ బాధిత కుటుంబాలకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్

మన తెలంగాణ/హుస్నాబాద్: అధైర్యపడొద్దు.. పార్టీ పక్షాన అండగా ఉంటామని బాధిత కుటుంబాలకు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హామీ ఇచ్చారు. మండల పరిధిలోని పొట్లపల్లి గ్రామానికి చెందిన బీజేపి హుస్నాబాద్ మాజీ మండల అధ్యక్షులు వేముల ప్రభాకర్ రెడ్డి, గజ్జెల లక్ష్మీనారాయణతోపాటు పట్టణ బీజేపి మాజీ అధ్యక్షులు దొడ్డి శ్రీనివాస్ మాతృమూర్తి అనసూర్య ఇటీవలే మృతి చెందగా.. బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ మేయర్ కోలాగాని శ్రీనివాస్, డిప్యూటీ మేయర్ సునీల్ రావు, సాయిని మల్లేశం, బోయినపల్లి ప్రవీణ్ రావు, కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి, ఖమ్మం వెంకటేశం, మాచర్ల కుమారస్వామి, పైడిపల్లి పృథ్వీరాజ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటే కార్యక్రమానికి గవర్నర్‌కు ఆహ్వానం

మన తెలంగాణ/సిద్దిపేట టౌన్/నర్సాపూర్: సేవా సంపర్క్ అభియాన్‌లో భాగంగా అక్టోబర్ 6న రామాయంపేట నుంచి సిద్దిపేట వరకు నిర్వహించనున్న మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్‌రావు తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లను ఆహ్వానించారు. బుధవారం లోక్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి కార్యక్రమ వివరాలను తెలియజేసి ఆహ్వానం అందించారు. కార్యక్రమంలో బీజేపీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, మెదక్ జిల్లా అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్‌గౌడ్ పాల్గొన్నారు.

## తుమ్మరాజమణి అంత్యక్రియల్లో పద్మా దేవేందర్‌రెడ్డి

మన తెలంగాణ/మెదక్ టౌన్: మెదక్ పట్టణ బీఆర్ఎస్ నా యకులు తుమ్మ లక్ష్మీ నారాయణ తల్లి తుమ్మ రాజమణి బుధవారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తె లుసుకున్న మాజీ డిప్యూటీ స్పీకర్ ఎం. పద్మా దేవేందర్‌రెడ్డి మెదక్ పట్టణంలోని నవాపేటకు చేరుకుని రాజమణి అం త్యక్రియల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుమ్మ లక్ష్మీ నారాయణతో పాటు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్ర గాఢ సానుభూతి తెలిపారు. రాజమణి మృతి బాధాకరమ ని, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. వీరి వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ ఆర్కే మల్లికార్జున్‌గౌడ్, నా యకులు లింగారెడ్డి, పెరిక కిషన్, బొద్దుల సంతోష్, మా య శ్రీనివాస్, మంభోజిపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ తదితరులున్నారు.


**తెలంగాణ గ్రామీణ బ్యాంక్**
రీజనల్ బిజినెస్ ఆఫీస్, హైదరాబాద్ - 2, ఇ.నెం. 2-1-520, 2వ అంతస్తు, బ్లాక్-డి, విజయశ్రీ సాయి సెరెన్నియా, ప్లాట్ నెం. 9, నల్లకుంట, శంకర్‌మఠ్ రోడ్, హైదరాబాద్ - 500044.

**స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**
అనుబంధం - 4-ఎ (రూల్ 8(6) & 9(1) నిబంధనలను చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదవబడు విధంగా స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తనఖా/ కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తులను తెలంగాణ గ్రామీణ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని, సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి రావలసిన బకాయి మొత్తం తేది: 23.07.2026 నాటికి రూ. 35,04,673/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల నాలుగు వేల ఆరు వందల డెబ్బై మూడు మాత్రమే) + వడ్డీ మరియు ఖర్చుల క్రింద వర్తించు మొత్తాలను రుణగ్రహీతలైన శ్రీ బొమ్మెర చంద్రమౌళి తండ్రి బొమ్మెర నర్సయ్య, ఫ్లాట్ నెం. 301, మూడవ అంతస్తు, లేక్ వ్యూ అపార్ట్‌మెంట్, తుర్కయంజాల్ గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ మండలం, రంగారెడ్డి జిల్లా - 501510 వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ బకాయిల వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను తేది : 15.10.2026న "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" నిబంధనపై విక్రయించబడును.

**స్థిరాస్తి వివరాలు**

వస్తుకేషనం సబ్ జిల్లా, రిజిస్ట్రేషన్ జిల్లా రంగారెడ్డి అధికార పరిధిలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి క్రింద రంగారెడ్డి జిల్లా, అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, తుర్కయంజాల్ గ్రామం వద్ద గల సర్వే నెం. 47, 48, 49 మరియు 50 లలో, తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలో, రంగారెడ్డి జిల్లా, రెవెన్యూ మండలం గల భూమి యావత్తు ప్లాట్ నెం. 410 ఉత్తర భాగముపై నిర్మించబడి 27 చ.గ.లు లేదా 22.57 చ.మీ.లకు సమానమైన విస్తీర్ణం గల భూమి అవిభాజ్యభాగంతో (549 చ.గ.లలో) 100 చ.అ.లలో 4 వీలర్ పార్కింగ్ ఏరియా మరియు 800 చ.అ.ల ప్లింత్ ఏరియా (కామన్ ఏరియాతో కలిపి) కలిగి యుండి లేక్ వ్యూ అపార్ట్‌మెంట్‌లో 3వ అంతస్తులో నెం. 301 గల నగం పూర్తి అయిన నివాస ఫ్లాట్ యావత్తు. మొత్తం భూమి సరిహద్దులు: ఉత్తరం : ప్లాట్ నెం. 411, దక్షిణం : ప్లాట్ నెం. 410 దక్షిణ భాగము, తూర్పు : ప్లాట్ నెం. 486, పడమర : 40' వెడల్పు రోడ్డు. ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం : ప్లాట్ నెం. 302, దక్షిణం : ఖాళీ ప్రదేశం, తూర్పు : 6' కామన్ ప్యాసేజ్/ ఎంట్రన్స్, పడమర : ఖాళీ ప్రదేశం.

| రిజర్వు ధర | బయానా | బిడ్ పెంపుదల మొత్తం | వేలం తేది | వేలం సమయం |
|---|---|---|---|---|
| రూ. 38,50,000/- | రూ.3,85,000/- | రూ. 10,000/- | 15-10-2026 | 1.00 PM to 02.30 PM |

బయానాకు ఆఖరు తేది: 15.10.2026న లేదా మ. 12.00 గం.ల లోగా
ఆస్తి తనిఖీ తేది & సమయం : 01.10.2026 నుండి 14.10.2026 వరకు ఉ. 11.00 గం.ల మరియు సా. 4.00 గం.ల మధ్య ముందస్తు అనుమతితో

1. అమ్మకపు ఇతర షరతులకు సంబంధించి ఏదైనా స్పష్టతలు లేదా మరిన్ని వివరాల కోసం, వేలంలో పాల్గొనదలచిన బిడ్డర్లు తెలంగాణ గ్రామీణ బ్యాంకు, మల్కాజిగిరి బ్రాంచ్, ఇ.నెం. 20-140, ప్లాట్ నెం. 101, జెబి కంప్లెక్స్, దయానంద్ నగర్, పవర్ స్టేషన్ దగ్గర, మల్కాజిగిరి, హైదరాబాద్-500047ను సంప్రదించవచ్చు. బిడ్డర్లు బ్యాంకు ఆమోదించిన రికవరీ ఏజెంట్ అయిన మెస్సర్స్ వాల్మీక మేనేజ్‌మెంట్ సర్వీసెస్, సెల్ నెం.లు: 8500429181, 9553204444 ను సంప్రదించవచ్చు. అలాగే, ఇ-వేలం తేదీకి ముందుగా, బ్యాంకు ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్)కు https://sarfeasi.auctiontiger.net, https://auctiontiger.net వెబ్ పోర్టల్‌లో కూడా సంప్రదించవచ్చు.
2. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నిబంధనలు మరియు షరతుల కోసం, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారి వెబ్‌సైట్ www.tgb.bank.in లో అందించిన లింకును దర్శించండి.
3. గమనిక: ఇ-వేలం తేదీకి ముందు బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించని పక్షంలో, పైన పేర్కొన్న తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించబడుతుందని సదరు రుణగ్రహీత / హామీదారులు / చట్టబద్ధ వారసులకు కూడా ఇది ఒక నోటీసు.
4. ఈ అమ్మకం, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశించిన నియమాలు / షరతులకు లోబడి ఉంటుంది.

తేది: 30.09.2026, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్



**తెలంగాణ గ్రామీణ బ్యాంక్**
రీజనల్ బిజినెస్ ఆఫీస్, హైదరాబాద్ - 2, ఇ.నెం. 2-1-520, 2వ అంతస్తు, బ్లాక్-డి, విజయశ్రీ సాయి సెరెన్నియా, ప్లాట్ నెం. 9, నల్లకుంట, శంకర్‌మఠ్ రోడ్, హైదరాబాద్ - 500044.

**స్థిరాస్తి అమ్మకం కొరకు అమ్మకపు ప్రకటన**
అనుబంధం - 4-ఎ (రూల్ 8(6) & 9(1) నిబంధనలను చూడుము)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 8(6)కు నిబంధనతో చదవబడు విధంగా స్థిరాస్తుల అమ్మకం కోసం ఇ-వేలం అమ్మకం ప్రకటన.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ వారికి తనఖా/ కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తులను తెలంగాణ గ్రామీణ బ్యాంక్, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క అధీకృత అధికారి ద్వారా భౌతికంగా స్వాధీనం చేసుకొని, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారికి రావలసిన బకాయి మొత్తం తేది : 30.07.2026 నాటికి రూ.1,05,61,945/- (రూపాయలు ఒక కోటి ఐదు లక్షల అరవై ఒక్క వేల తొమ్మిది వందల నలభై ఐదు మాత్రమే) + వడ్డీ మరియు ఖర్చుల క్రింద వర్తించు మొత్తాలను శ్రీమతి వనపల్లి రమణమ్మ & శ్రీ వనపల్లి నాగేంద్రబాబు, ఇం.నెం.5-61/1, కుందన్‌పల్లి గ్రామం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ, కీసర మండలం, మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ వారి నుండి సెక్యూర్డ్ క్రెడిటార్ బకాయిలు వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తులను తేది : 16.10.2026న "ఎక్కడ ఎలా ఉందో, ఏది ఎలా ఉందో మరియు ఏదైతే ఎలా ఉందో అది అలానే" నిబంధనపై విక్రయించబడును.

**స్థిరాస్తి వివరాలు**

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కీసర మండలం, దమ్మాయిగూడ మున్సిపాలిటీ, కుందన్‌పల్లి గ్రామంలో గల లేఅవుట్ ఫైల్ నెం.14494/ఎంపి2/సిపిఎల్/హెచ్/2006లో 1768.0 చ.అ.ల ప్లింత్ ఏరియా అదనపు (గ్రౌండ్ ఫ్లోర్)తో 267.0 చ.గ.లు లేదా 223.21 చ.మీ.ల విస్తీర్ణం, ఓ.ఎస్.ఆర్. టౌన్ షిప్‌లో సర్వే నెం.144 భాగములోని భాగములో ప్లాట్ నెం.56పై నివాస ఇం.నెం.5-61/1 యావత్తు. సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.55, దక్షిణం : ప్లాట్ నెం.57, తూర్పు : ప్లాట్ నెం.66, పడమర : 40' వెడల్పు రోడ్డు.

| రిజర్వు ధర | బయానా | బిడ్ పెంపుదల మొత్తం | వేలం తేది | వేలం సమయం |
|---|---|---|---|---|
| రూ.1,15,00,000/- | రూ. 11,50,000/- | రూ. 10,000/- | 16-10-2026 | 1.00 PM to 02.30 PM |

బయానాకు ఆఖరు తేది: 16.10.2026న లేదా మ. 12.00 గం.ల లోగా
ఆస్తి తనిఖీ తేది & సమయం : 01.10.2026 నుండి 15.10.2026 వరకు ఉ. 11.00 గం.ల మరియు సా. 4.00 గం.ల మధ్య ముందస్తు అనుమతితో

1. అమ్మకపు ఇతర షరతులకు సంబంధించి ఏదైనా స్పష్టతలు లేదా మరిన్ని వివరాల కోసం, వేలంలో పాల్గొనదలచిన బిడ్డర్లు తెలంగాణ గ్రామీణ బ్యాంకు, జవహర్‌నగర్ బ్రాంచ్ ఇ.నెం. 7-797, టీవీఎస్ షోరూమ్ పైన, మున్సిపల్ కార్యాలయం దగ్గర, ఎస్‌బిఐ ఎదురుగా, బాలాజీ నగర్, జవహర్‌నగర్, కాప్రా మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా - 500 087 వారిని సంప్రదించవచ్చు. బిడ్డర్లు బ్యాంకు ఆమోదించిన రికవరీ ఏజెంట్ అయిన మెస్సర్స్ వాల్మీక మేనేజ్‌మెంట్ సర్వీసెస్, సెల్ నెం.లు: 8500429181, 9553204444 ను సంప్రదించవచ్చు. అలాగే, ఇ-వేలం తేదీకి ముందుగా, బ్యాంకు ఆమోదించిన సర్వీస్ ప్రొవైడర్ మెస్సర్స్ ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్ (ఆక్షన్ టైగర్)కు https://sarfeasi.auctiontiger.net, https://auctiontiger.net వెబ్ పోర్టల్‌లో కూడా సంప్రదించవచ్చు.
2. అమ్మకానికి సంబంధించిన సవివరమైన నిబంధనలు మరియు షరతుల కోసం, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారి వెబ్‌సైట్ www.tgb.bank.in లో అందించిన లింకును దర్శించండి.
3. గమనిక: ఇ-వేలం తేదీకి ముందు బకాయిలు పూర్తిగా తిరిగి చెల్లించని పక్షంలో, పైన పేర్కొన్న తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించబడుతుందని సదరు రుణగ్రహీత / హామీదారులు / చట్టబద్ధ వారసులకు కూడా ఇది ఒక నోటీసు.
4. ఈ అమ్మకం, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద నిర్దేశించిన నియమాలు / షరతులకు లోబడి ఉంటుంది.

తేది : 30.09.2026 ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, తెలంగాణ గ్రామీణ బ్యాంక్



**SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**
హోమ్ లోన్ సెంటర్ - సికింద్రాబాద్, సికింద్రాబాద్
అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 3వ అంతస్తు, పాట్నీ సర్కిల్, సికింద్రాబాద్ - 500003.
ఇ-మెయిల్ ఐడి : racpc.zohyd@sbi.co.in

అధీకృత అధికారి యొక్క వివరములు: పేరు: శ్రీ ఎస్. వెంకట రమణ, చీఫ్ మేనేజర్ / అధీకృత అధికారి ఇ-మెయిల్ ఐడి: racpc.zohyd@sbi.co.in, మొబైల్ నెం. 7799882045

అనుబంధము-IV A (రూల్ 8(6) & 9(1)లోని నిబంధనలను చూడుము)

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6) & 9(1)తో చదవబడు నిబంధనల క్రింద బ్యాంకుకు తనఖాపెట్టిన/ ఛార్జ్ యందున్న స్థిరాస్తి అమ్మకం.

ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత/ హామీదారులు/ తనఖాదారులు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయునది ఏమనగా క్రింద తెలిపిన స్థిరాస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/ ఛార్జ్ చేయబడినది వారిని సెక్యూర్డ్ క్రెడిటార్‌గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారి అధీకృత అధికారి ద్వారా నిర్మాణాత్మకంగా స్వాధీనం చేసుకొని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయి ఉన్న మొత్తము తేది: 18.08.2026 నాటికి రూ. 45,70,941-00 (రూపాయలు నలభై ఐదు లక్షల డెబ్బై వేల తొమ్మిది వందల నలభై ఒకటి మాత్రమే) + తేది: 19.08.2026 నుండి భవిష్య వడ్డీ మరియు అనుషంగిక వ్యయములు, ఖర్చులు, ఛార్జీలు, వగైరాలతో శ్రీ షేక్ జమీల్ తండ్రి శ్రీ షేక్ రాజావలి మగరోమ్, ఫ్లాట్ నెం.291, గ్రామకంఠం, మల్కాజ్గిరి, జవహర్ నగర్, సికింద్రాబాద్ - 500087, ప్రస్తుత చిరునామా: శ్రీ షేక్ జమీల్ మెస్సర్స్ తెలంగాణ ఫుడ్ కోర్ట్, ఇం.నెం.19-120, గౌతం నగర్, మల్కాజ్గిరి, హైదరాబాద్-500047 వారి నుండి రావాల్సినందుకు క్రింద తెలిపిన ఆస్తి "ఎక్కడ ఎలా ఉందో" మరియు "ఏది ఎలా ఉందో" "అది అలాగే" "ఆశ్రయ పెట్టుకున్నదే" ప్రాతిపదికన" తేది: 16.10.2026న అమ్మబడును.

**స్థిరాస్తుల వివరణ, రిజర్వు ధర, డిపాజిట్ చేయవలసిన బయానా, వేలం తేది & సమయం మరియు బిడ్డు పెంపుదల మొత్తం వివరాలు దిగువ తెలుపబడినవి:**

శ్రీ షేక్ జమీల్ తండ్రి శ్రీ షేక్ రాజావలి మగరోమ్ పేరున మల్కాజిగిరి ఎస్ఆర్ఓ, రిజిస్టర్ చేయబడి రిజిస్టర్డ్ సేల్ డీడ్ నెం.312/2025, తేది : 18.01.2025 ప్రకారం తెలంగాణ మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా, మల్కాజిగిరి సబ్ మరియు మండలం, గ్రేటర్ హైదరాబాద్, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మల్కాజిగిరి ఆనంద్‌బాగ్ వద్ద గల సర్వే నెం.లు 41/2/1 & 2, 41/3 & 41/4 లో లేఅవుట్‌లో భాగముగా ఏర్పడి ప్లాట్ నెం.5 నిర్మించబడి 246.00 చ.గ.లలో 40.00 చ.గ.ల విస్తీర్ణం గల భూమి అవిభాజ్యభాగంతో పాటు కామన్ ఏరియాలతో కలిపి మొత్తం 1014.00 చ.అ.ల ప్లింత్ ఏరియాతో పిటిఐ నెం.1170605557 పాత నెం.24-75/1, నెం.24-80/3/ఎస్ఎఫ్-6 గల మున్సిపల్ అదనం "సాయి అపార్ట్‌మెంట్స్"గా పిలువబడే భవనములోని 3వ అంతస్తులో నివాస ఫ్లాట్ నెం.6 యావత్తు. ఫ్లాట్ సరిహద్దులు : ఉత్తరం : ఖాళీ ప్రదేశం, దక్షిణం : ఖాళీ ప్రదేశం, తూర్పు : ఫ్లాట్ నెం.5, పడమర : ఖాళీ ప్రదేశం. భవనము సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నెం.4 & ఇం.నెం.24-75/2, దక్షిణం : ప్లాట్ నెం. 6 & ఇ.నెం. 24-81/6, తూర్పు : పొరుగువారి కాలనీ, పడమర : 33'-0" వెడల్పు రోడ్.

| రిజర్వు ధర | బయానా | బిడ్డు పెంపుదల | వేలం తేది | వేలం సమయం |
|---|---|---|---|---|
| రూ. 39,49,100/- | రూ. 3,94,910/- | రూ. 25,000/- | 16.10.2026 | ఉ.11.00 నుండి సా.04.00 వరకు |

ఆస్తి తనిఖీ తేది & సమయం : 01.10.2026 నుండి 14.10.2026 వరకు ముందస్తు అనుమతితో ఉ. 11.00 గంల నుండి సా. 4.00 గంల మధ్య.

బయానా చెల్లింపు : బిడ్డర్లు మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్ చే అమలు చేయబడుతున్న విధానం ప్రకారం వేలం తేదీ కంటే ముందుగా అవసరమైన కెవైసి డాక్యుమెంట్స్ మరియు రిజిస్ట్రేషన్ రుసుము ఏర్పాటు చేయడం ద్వారా https://baanknet.com/eauction-psb/bidder-registration ద్వారా తమంతట తాము రిజిస్టర్ చేసుకోవలెను. రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌కు కొంత సమయం పడుతుంది. బిడ్డర్లు ఆన్‌లైన్ బయానా మొత్తాన్ని ఆన్‌లైన్ బ్యాంక్ ఖాతా నుండి NEFT/ RTGS ద్వారా మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ప్రైవేట్ లిమిటెడ్, https://ebkray.in వద్ద నిర్వహించబడుతున్న ఆన్‌లైన్ బిడ్డర్ ఖాతాలో జరిపి చేయబడిన చలాన్ ద్వారా జమ చేయవలెను.

1) అమ్మకం యొక్క ఇతర నిబంధనలకు సంబంధించి తదుపరి వివరాలు మరియు ఏదేని స్పష్టీకరణం కొరకు కాగోరు బిడ్డర్లు అధీకృత అధికారి, హోమ్‌లోన్ సెంటర్, సికింద్రాబాద్, సికింద్రాబాద్ - అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్, 3వ అంతస్తు, పాట్నీ సర్కిల్, సికింద్రాబాద్ - 500003, మొబైల్ నెం. 7799882045 వారిని సంప్రదించవచ్చును. బిడ్డర్లు బ్యాంక్ వారి కేటాయించిన ఏజెంటు డి. మల్లికార్జున్, సెల్ నెం. 9346734563 మరియు బ్యాంకు వారి ఆమోదిత సర్వీస్ ప్రొవైడర్ M/s PSB Alliance పోర్టల్ https://baanknet.com, Help line +918291220220, e-mail- support.baanknet@psballiance.com వారిని కూడా ఇ-వేలం తేది కంటే ముందుగా సంప్రదించవచ్చును.
2) అమ్మకము యొక్క సవివరమైన నియమనిబంధనల కొరకు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, సెక్యూర్డ్ క్రెడిటార్ వారి వెబ్‌సైట్ 1. https://bank.sbi/, www.sbi.co.in, 2. https://baanknet.com లలో ఏర్పాటు చేయబడిన లింక్ రిఫర్ చేయగలరు.
3) గమనిక : ఇ-వేలం తేదీలోగా పూర్తిగా బకాయి మొత్తాలను చెల్లించనిచో పైన తెలిపిన తేదీన ఆస్తి యొక్క ఇ-వేలం అమ్మకం నిర్వహించుట గురించి సదరు రుణము యొక్క రుణగ్రహీత/ చట్టబద్ధ వారసులకు ఇది నోటీసుగా కూడా ఉంటుంది.
4) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద పేర్కొనబడిన రూల్స్/నిబంధనలకు లోబడి అమ్మకం నిర్వహించబడుతుంది.

ప్రదేశం: హైదరాబాద్ తేది: 30.09.2026 సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా




Scanned with OKEN Scanner